## సినీమా ప్రపంచం ***

పంతులమ్మ :—జి. రామబ్రహ్మంగారి దర్శకత్వాన తయారైన సారథివారి పంతులమ్మ డిసెంబరు 6 తేదీ ఆంధ్రదేశమంతటా విడుదలగుచున్నది. చిత్రం మొత్తంమీద చాలాబాగావుంటుందనీ, సంగీతం వినదగి ఉన్నదనీ టాక్. ఒకటి మాత్రం మన మనుకోవచ్చు. రామబ్రహ్మంగారి చిత్రాంలో నేటి జాతీయైక్య భంగకర సాంఘిక సమస్యల గూర్చిన్నీ, పల్లెటూరి ప్రజలకునచ్చే దృశ్యాలున్నూ, ముఖ్యంగా వుంటవి అని.

★

"గరుడ గర్వభంగం" :—చిత్ర నిర్మాతలకు మాంచి ప్రోత్సాహమిస్తున్నది.

★

"చెంచు లక్ష్మి" :—అంతాపూర్తి అయినట్లే. వసంతంలో విడుదల కావచ్చు.

★

వాహినివారు :—స్వర్గసీమ, యోగివేమన, తెలుగులోను, విప్రనారాయణ తమిళంలోను, తీయబోతున్నారు.

★

జగదీశ్ రేణుక, ప్రతిభ, మున్నగు సినిమా తల్లులు గర్భంతోనున్నవి. 1944 లో ప్రసవం.

★

నెల్లూరు టపుకాలో

వినాయకలో—"మంగమ్మ శపథం" 17 తేది రిలీజ్ కౌతుంది.

కొత్తహాలులో—హిందీ చిత్రం 'ఖైదీ' రేపటి నుంచి.

## వార్తలు ★ ★ ★

యుద్ధం మూలంగా, చైనాలో కనీస జీవితావసరాలగు అన్ని వస్తువుల ధరలు ఏడువేల రెట్లు పెరిగినాయట

• • •

ముసోలినీ ఆత్మహత్య చేసుకున్నాడని ధృవపడని ఒక స్వీడిష్ పత్రిక వార్త!

• • •

జర్మనీలో 5 వేల మంది భారత సైనికులు ఖైదీలుగా వున్నారట.

• • •

డాక్టర్ సుబ్బరాయణ్ కుమారుడు మేజర్ కుమారమంగళం, జర్మనీల యుద్ధ ఖైదీగావుంటూ ఈ మధ్యనే తప్పించుకువచ్చి, మిత్ర సైన్యాలలో చేరాడు.

• • •

తంజాపూర్ జైలులో 250 మంది టిటెన్యూలకు మాత్రం స్థలంవుండగా, యీనాడు 500 మందికిపైగా టిటెన్యూలు వుంచబడినారా?

• • •

ఇతర రాష్ట్రాలకు పంపబడిన మన రాష్ట్రీ టిటెన్యూలను మన రాష్ట్రానికి రప్పించదలచు కోలేదట మద్రాస్ ప్రభుత్వం!

• • •

ప్రసిద్ధ కరపత్రాలు పంపినారని, మధురలో 14 గురికి ఆరేసి నెలలు కఠిన శిక్ష విధింపబడింది.

• • •

బొంబాయిలో నాగ్గ్రాలకు ఒక వస్త్రం బొస్పిన ఒక కుర్రాడు అమ్మగా (కొన్ని వందలరూపాయలు విలువచేసే వస్త్రాలను) ఏడుగురు కొనుక్కున్నారు వాటిని. అవి దొంగ సొమ్మట. అమ్మినపిల్లవానిని, కొనుక్కొన్న పెద్దల ఏడుగురిని అరెస్టుచేశారు.

## అమృతలూరులో జోషీ మురా

కొమ్ముగుంటపాక్షి వీరుడు చింతల సూర్యనారాయణ, బాల గంగాధరరావులు 7 తేదీన మాష్టాగ్ని వద్ద జరిపిన సందర్భంలో "జాతుల స్వాతంత్ర్యం" అనే విషయముపై వర్ణించిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక, పేల ముఖంతో సభాస్థలంనుండి తప్పుకున్నారు. (ఓ. వి.)




**Distributors:**

*For Andhra*
Poorna Pictures
Bezwada.

*For Nizam, Mysore and ceded Districts.*
Chandra Films Ltd.
Bangalore city.

## ఇండ్ల సోదాలు

కాకినాడలో, ఈనెల 11 తేదీన, పోలీసు సూపరింటెండెంటుగారు, ఆంధ్రరాష్ట్ర జాతీయ విద్యార్థి సంఘ సహాయ కార్యదర్శి కామ్రేడ్ చిపుకుల వెంకటేశ్వర్లు యింటిని సోదాచేశారు. ప్రసిద్ధ వాఙ్మయమేమీ దొరకలేదు.

• • •

గుంటూరులో దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారి ఇల్లున్ను, శేషాచారి రూము, హిందూ కాలేజి హాస్టలు వగైరాలను పోలీసులు సోదా చేశారు. అయినా యేమీ దొరకలేదు.

• • •

గుంటూరులో జాతీయ విద్యార్థిసంఘ సభలను నిషేధించిన దిమ్మట, జాతీయ విద్యార్థి సంఘానికి తత్త్వ దారులు పబువురిపై, విసభలు, హాజరేగింపుల వగైరాలలో పాల్గొనరాదని డిఫెన్సు రూల్స్ క్రింద నిర్బంధాలు విధించారు.

## జాతీయ విద్యార్థి సంఘాలు

గోదావరిజిల్లా రాజోలులో జాతీయ విద్యార్థిసంఘం ఏర్పడింది. రాష్ట్రసంఘ కార్యదర్శి భీమశంకరం, జిల్లా ఆర్గనైజరు కృష్ణమరాజు, కాకినాడ సిటీ సంఘ కార్యదర్శి కామేశ్వరరావు ప్రభృతులు సభలో జాతీయ విద్యార్థి సంఘాల ఆవశ్యకతను గురించి మాట్లాడిరి. సమ్మానసభలో "ప్రజాయుద్ధం, పాకిస్తాన్" అనిగల దేశద్రోహపు నినాదాల బండారాన్ని బయటపెట్టారు.

రాజోలు జాతీయ విద్యార్థి సంఘమునకు కామ్రేడ్ యస్. విశ్వేశ్వరరావును కార్యదర్శిగను కామ్రేడ్స్ దొల్లా యన్నిరామయ్య, మేడూరి సూర్యనారాయణ, భాస్కరరావు, నాగేశ్వరరావులను కార్యవర్గ సభ్యులుగను యెన్నుకొన్నారు.

రామకృష్ణా మిల్సు

స్వదేశీ స్టోర్సు

ధరలు పూర్తిగా తగ్గించాము.

నవనాగరికతననుసరించి బనారస్ - బెంగుళూరు పట్టుచీరెలు, సరిగెవస్త్రాలు, పిల్లలు వాయిలు, క్రొత్తరకం చీరెలు, నిల్కు జాకెట్లు - షర్టింగులు, కోటింగులు, కోరినవన్ని ఒకే చెంట యిచ్చెదము. స్టాకులయిపోతూవున్నవి. ఇప్పుడుంటే తొందరైనసరుకులు యిక లభ్యమవవేమో! త్వరపడండి.

ట్రంకురోడ్డు, నెల్లూరు. —రాయవరపు జనన్నాథం

Printer, Publisher & Editor N. V. RAMA NAIDU, Zamin Ryot Power Press, 168 Danduvari St., Nellore (S. I.)